# భారీ మెజార్టీయే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారం

**• ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి పథకాలను వివరిస్తున్న నాయకులు • మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తున్న నేతలు**



ఆత్మాకూర్‌లో ప్రచారం చేస్తున్న నాగిరెడ్డిపేట జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి



దేమికలాన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఎల్లారెడ్డి పట్టణంలో..

ఎల్లారెడ్డి/ తాడ్వాయి/ ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి, నవంబర్ 22: భారీ మెజార్టీయే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాను వివరిస్తున్నారు. మరోసారి అధికారంలోకి వస్తే చేపట్టే కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు.



గాంధారిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాడ్వాయి మండలంలోని దేమి కలాన్, బ్రహ్మాజివాడి, సంగోజివాడి, బ్రాహ్మణపల్లి, కరడ్‌పల్లి, నందివాడ, ఎర్రాపహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిందర్‌రెడ్డి, నాయకులు పౌరాజు, బాలయ్య, రమేశ్‌రావు, బాపూరావు, మహిపాల్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మాకూర్ గ్రామంలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే పింఛన్లతో పాటు రైతుబంధు సాయాన్ని విడుతల వారీగా పెంచుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, నాయకుడు ప్యాలాల రాములు కోరారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో వారు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రౌడీ రాజకీయాలకు భయపడి, కల్లబొల్లి మాటలకు మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటేయవద్దన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో వార్డు కౌన్సిలర్లు పద్మ శ్రీకాంత్, జంగం నీలకంఠం అప్ప, అల్లం శ్రీను, భూంగారి రాము, సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్‌గౌడ్, నాయకులు గాదె తిరుపతి, సుభాష్ అప్ప, సంగని పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలోని పలు వార్డుల్లో జడ్పీటీసీ శంకర్‌నాయక్, ఎంపీపీ రాధాబలరాం, సర్పంచ్ సంజీవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటేసి సురేందర్ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రెడ్డిరాజు, మండల కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముస్తఫా, నాయకులు రాంకిషన్‌రావు, కమ్మరి స్వామి, దొల్లు సాయులు, చాకలి సంజీవ్, చాకలి శ్రీను, ప్రవీణ్‌కుమార్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**FORMAT C-1**

**(For candidate to publish in Newspapers,TV)**

**Declaration about Criminal Cases**

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & address of Candidate : **SURENDAR JAJALA H.NO.2-52/3, NALLAMADUGU VILLAGE&POST,LINGAMPET MANDAL, KAMAREDDY .**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY 2023**

Name of Constituency : **15- YELLAREDDY**

I **SURENDAR JAJALA** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **CC No.166/217 AJFCM KMR** | **FIR No. 21/2017 P.S. Devunipally Kamareddy 503111** | **- Pending -** | **U/S.341, 143, R/w 34 IPC Unlawful Assemble at District Collectorate Kamareddy** |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. NO | Name of court & date(s) of Orders (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..



ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పెద్దకొడప్‌గల్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 22: కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన 30 మంది హమాలీలు, వార్డు మెంబర్ సురేశ్ పటేల్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గొర్రె రాములు, శంకర్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. మరోసారి షిండే గెలుపు ఖాయమని, సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, నాయకులు జాఫర్‌షా, క్రిష్ణ, హన్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు అండగా పీఆర్టీయూ



బాధితురాలు పుష్పలతకు రూ.లక్ష చెక్కును అందజేస్తున్న పీఆర్టీయూ బాధ్యులు

పిట్లం, నవంబర్ 22: ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్టీయూ)లో క్రియాశీల సభ్యత్వం ఉన్న ఉపాధ్యాయులకు పీఆర్టీయూ అండగా ఉంటుందని ఈ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుషాల్ అన్నారు. పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన బోండ్ల విఠల్ అనే ఉపాధ్యాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన భార్య పుష్పలతకు పీఆర్టీయూ సంక్షేమ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి బన్సీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.